# July - 2021

## రైతులకు ఔషధ మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

రేణిగుంట, జూలై 3: మండలకేంద్రం సమీపంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం రైతులకు పూలు, ఔషధ మొక్కల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, ఔషధ మొక్కల పెంపకంతో మెరుగైన ఆదాయం సమకూరుతుందని చెప్పారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, సుదాకర్, పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేవీకేలో పెరటితోట నారు



రైతులకు నారు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్త శ్రీనివాసులు

రేణిగుంట: రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ పరిధిలోని రాస్ కేవీకేలో రైతులకు కావాల్సిన పెరటితోటల నారు అందుబాటులో ఉన్నట్లు రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. టమోటా, మిరప, వంగ, ఉల్లి, వంటి కూరగాయల నారుతోపాటు బంతి, చామంతి, సంపంగి, మునగ, బొప్పాయి లాంటి పూల, ఫలసాయ నారు కేవీకేలో అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలోని రైతులు అవగాహనలేమితో ప్రైవేటు నర్సరీల నుంచి అధిక ధరలకు మొక్కలను కొనుగోలు చేస్తున్నారన్నారు. కేవీకేలో ప్రత్యేక నెట్‌షెడ్ నర్సరీలో కోకోపిట్, వర్మికంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువులను ఉపయోగించి నాణ్యమైన మొక్కలను పెంచుతున్నామన్నారు. కావాల్సిన రైతులు నామమాత్రపు రుసుం చెల్లించి మొక్కలను తీసుకెళ్లవచ్చని తెలిపారు. వివరాలకు 9908800684, 7989311451 నంబర్లను సంప్రదించాలన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

సాక్షి చిత్తూరు 3/4

## చెట్లతోనే సహజసిద్ధ ప్రాణవాయువు



మొక్కలు నాటుతున్న ప్రధాన శాస్త్రవేత్త డా.శ్రీనివాసులు

రేణిగుంట: భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్), న్యూఢిల్లీ 93వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం రేణిగుంట మండలం కరకంబాడి సమీపంలో ఉన్న రాస్ కేవీకేలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 130 శ్రీగంధం చెట్లు, 20 రకాల పండ్ల జాతి మొక్కలను కేవీకే ఆవరణలో నాటారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డా.శ్రీనివాసులు మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో ఆక్సిజన్ అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, చెట్లను పెంచడం ద్వారా ప్రాణవాయువును సహజసిద్ధంగా సృష్టించవచ్చన్నారు. అలాగే వ్యవసాయ సాగు పద్ధతులు, లాభసాటి వంగడాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా.బి.శ్రీనివాసులు, డీని, నిమ్మ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త నాగరాజు, కేవీకే శాస్త్రవేత్తలు డా.శ్రీలత, సుధాకర్, దివ్య, రాముకుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 3

## రైతులకు కంది విత్తనాలు పంపిణీ



ఆంధ్రప్రభ చిత్తూరు 15

## సరాకా అశోకా ఔషధ మొక్కలు పంపిణీ

- కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు



## సేంద్రియ ఎరువుల తయారీకి రాస్ సహకారం అందించండి

- పెనుమాల తులసి నెహ్రూ



రేణిగుంట, జూలై 27 (ప్రభ న్యూస్): తిరుపతి నగరపాలక సంస్థ నుంచి సేకరిస్తున్న తడి పొడి చెత్త ను ఉపయోగించి తయారు చేసే సేంద్రియ ఎరువుల తయారీకి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సహాయ సహకారాలు అందించాలి అని ప్రముఖ పారిశ్రామికవేత్త పెనుమాల తులసి నెహ్రూ కోరారు.

## క్లుప్తంగా

### రాస్ కేవీకేకు ఐసీఏఆర్ అవార్డులు



కేవీకే ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు

రేణిగుంట : రాస్ కృషి విజ్ఞాన కేంద్రానికి ఆరు విభాగాల్లో అవార్డులు వచ్చినట్లు సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. శుక్ర వారం కరకంబాడి సమీపంలోని రాస్ కేవీకేలో ఆయన మాట్లాడుతూ ఐసీఏఆర్ డీజీ డాక్టర్ త్రిలోచన్ మహాపాత్ర ఆధ్వర్యంలో 6 నుంచి 8వ తేదీ వరకు కృషి విజ్ఞాన కేంద్రాల సమావేశం నిర్వహించారన్నారు. ఈ సందర్భం గా ఉత్తమ వార్షిక నివేదిక, అపరాలు, నూనె గింజల పంటల్లో ప్రదర్శన క్షేత్రాలు, రైతులు, విస్తరణ అధికారులతో చేపట్టి కార్యక్రమాలు,, స్వచ్ఛభారత్ తదితర విభాగాల్లో రాస్ కేవీకే ఆరు అవార్డులు కైవసం చేసుకుందని వివరిం చారు. అనంతరం కేవీకే శాస్త్రవేత్తలను రాస్ జనరల్ సెక్రటరీ ఎస్.వెంకటరత్నం అభినం దించారు.

సాక్షి Sat, 10 July 2021
https://epaper.sakshi.com/c

## ఔషధ మొక్కలతో ప్రయోజనాలు మెండు



విజయపురం, జూలై 14 (ప్రభన్యూస్) : ఔషధ మొక్కలతో ప్రయోజనాలు మెండుగా ఉంటాయని తిరుపతి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పద్మజ పేర్కొన్నారు. బుధవారం మండలంలో పన్నూరు రైతు భరోసా కేంద్రంలో రైతులకు వ్యవసాయంపై మెలకువలపై అవగాహన సమావేశం నిర్వహించారు. శాస్త్రవేత్త డాక్టర్ ఠాగూర్ మాట్లాడుతూ చెరకు యాజమాన్యం, పద్ధతులను చిరు ధాన్యం సాగు గురించి వివరించారు. పట్టు పరిశ్రమలపై ఈ క్రాఫ్ట్ బుకింగ్ గురించి, మామిడి యాజమాన్యంపై పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పరమేశ్వరి, ఉద్యానవన శాఖ అధికారి సురేష్ రెడ్డి, పశువైద్యాధికారి ఉమా, సర్పంచ్ కుమార్, రాణి నారాయణ రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు పొలాల పరిశీలన



స్వర్ణ సాగరం కెవిబిపురం: కెవిబిపురం మండలం లోని శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు వరి వేరుశనగ పొలాలను సందర్శించారు. కళత్తూరు ఆరె పంచాయతీల్లో వరి వేరుశనగ పంటలను పరిశీలించి ఆయా పంటలకు చేపట్టాల్సిన చర్యలను తెలియజేశారు వరి పంటకు ఆకు ఎండు తెగులు ఆకు చెర తెగులు ఆశించి ఉందని శాస్త్రవేత్తలు బృందం తెలియజేశారు బ్యాక్టీరియల్ సోకకుండా ఎలాంటి ఎరువు వేయాలి ఎలాంటి మందులు వేయాలి రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చిత్తూరు డాక్టర్ ఎం శ్రీనివాసులు సీనియర్ శాస్త్రవేత్త హెడ్ రాస్ కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి మనోహర్ సహాయ వ్యవసాయ సంచాలకులు చిట్టిబాబు మండల వ్యవసాయ అధికారి కెవిబిపురం మరియు రైతులు పాల్గొన్నారు



## రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో ఉద్యాన షెడ్ నెట్ నర్సరీ పెంపకం

రేణిగుంట, జూలై 27 (ప్రభ న్యూస్): రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో షేడ్ నెట్ నర్సరీ ద్వారా అందించే నారు , శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సైంటిస్ట్ ఎస్ శ్రీనివాసులు, మరో సైంటిస్ట్ సుధాకర్ తెలిపారు. జిల్లాలో కొంత విస్తీర్ణంలో కూరగాయలు, పూల తోటల పెంపకం చేస్తున్నారు. ఈ పంటలు సాగు చేయటానికి పుంగనూరు, మదనపల్లి, పీలేరు వద్దనున్న ప్రైవేటు నర్సరీల మీద ఆధార పడుతున్నారు. ప్రైవేటు నర్సరీవారు పెంచే వివిధ రకాల టమాట, మిరప, వంగ మరియు పూల నారు మొక్కలను అధిక ధరల వెచ్చించి రవాణా చేసుకుని పంటలను సాగు చేస్తున్నారు. నాణ్యత లేని నారు మొక్కలకు సాగు చేసి ఆశించిన పంటిగుబడిని పొందలేకపోతున్నారని వారన్నారు. ఇంకా, కొన్ని సందర్భాలలో పంట పూర్తిగా విఫలం కావటం లేదా నాణ్యమైన పంటిగుబడులు రాకపోవటం జరుగుతోందని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాస్-కృషి విజ్ఞాన కేంద్రం, కరకంబాడి వారుప్రొట్రేలలో కోకోపీట్ మరియు వెర్మి కంపోస్ట్ మిశ్రమాన్ని వినియోగించి కూరగాయ మరియు పూల తోటల



నారు పెంపకంపై వివరిస్తున్న శాస్త్రవేత్త సుధాకర్

పెంపకానికి కావల్సిన ఆరోగ్యమైన, నాణ్యమైన నారు మొక్కలను ఉత్పత్తి చేసేందుకు నూతనంగా షేడ్ నెట్ నర్సరీ నిర్మాణాన్ని ప్రారంభించామని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. ఆయన ప్రముఖ [illegible] తులసీ స్వామి తో మాట్లాడుతూ కె.వి.కె శాస్త్ర వేత్తల పర్యవేక్షణలో సరైన యాజమాన్య, సస్యరక్షణ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దీంతో మొక్కలు నాణ్యంగా ఉంటాయని తెలిపారు. రైతులు వారికి కావల్సిన పంటల వారీగా విత్తనాలను అందచేస్తే, నామమాత్రపు రుసుంతో నిర్ణీత సమయంలో నాణ్యమైన నారు మొక్కలను అందిస్తామని పేర్కొన్నారు. రైతులకు కావల్సిన నారుమొక్కల వివరాల కోసం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్ ను ఫోన్ నెంబర్ 9908836684 ద్వారా సంప్రదించవచ్చునని తెలియజేశారు. ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కేవీకే ఉద్యాన షేడ్ నెట్ నర్సరీలో భారతీ ఉద్యాన పరిశోధన సంస్థ బెంగుళూరు వారు విడుదల చేసిన టమోటా, మిరప, వంగ, ఉల్లి, బంతి, చామంతి, సంపంగి పంటలకు చెందిన అధిక దిగుబడినిచ్చే రకాలు, తెగుళ్ళను తట్టుకొనే రకాలకు చెందిన నారు మొక్కలను పంపిణీ చేశామని తెలిపారు. ప్రస్తుతం టమాట, వంగ, మిరప, ఉల్లి, బంతి, చామంతి, సంపంగి, మునగ, బొప్పాయి మొక్కలను రైతులకు పంపిణీ చేయడానికి నర్సరీ పెంపకం తెలిపారు. ఈ సందర్భంగా రాస్ కె.వి.కె నర్సరీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆంధ్రప్రభ Wed, 28 July 2021
https://epaper.prabhanews.com/c/62088822

## నేల పరీక్ష చేయించండి.. భూమి ఆరోగ్యాన్ని కాపాడండి

